రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం

■ కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి

అల్లాపూర్, ఏప్రిల్ 7: మల్కాజిగిరి పార్లమెంట్ సెగ్మెంట్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి గెలుపు ఖాయమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. అల్లాపూర్ డివిజన్ పరిధి చంద్ర గార్డెన్స్‌లో ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మణ్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ సబీహా బేగంతో ఆదివారం కలిసి కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పదేండ్లుగా తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. కేటీఆర్, కేసీఆర్ సహకారంతో కూకట్‌పల్లిలో రూ.కోట్ల నిధులు వెచ్చించి ఫ్లైఓవర్లు, అండర్ పాస్లు, చెరువులు, నాలాలు, ఫంక్షన్ హాళ్లు, కమ్యూనిటీ హాళ్లు నిర్మించామని ఎమ్మెల్యే తెలిపారు. బీఆర్ఎస్ ఓటు వేసేలా ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత కార్యకర్తలు, నేతలపైనే ఉందన్నారు. స్థానికుడు రాగిడి లక్ష్మారెడ్డి, గెలిపించుకునేందుకు ఇంటింటికీ తిరిగి ప్రచారాన్ని ముమ్మరం చేయాలని సూచించారు. జాతీయ పార్టీలైన, కాంగ్రెస్ బీజేపీలు స్థానికులను కాకుండా ఎక్కడి నుంచో అభ్యర్థులను తీసుకొచ్చి ఇక్కడ పోటీకి పెట్టారని, వారు ఎప్పుడూ అందుబాటులో ఉండరనే విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా అల్లాపూర్ ఓటర్లను విజ్ఞప్తి చేశారు.

గెలిపిస్తేనే.. అభివృద్ధికి పాటుపడుతా

మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి 'పట్నం'

దుండిగల్, ఏప్రిల్ 7: మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం నుంచి తనను గెలిపిస్తేనే ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని స్ప్రింగ్ విల్లే కాలనీతో పాటు 14వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలను హన్మంతరెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలాగోపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొలను శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్‌రెడ్డితో పాటు ఆయా కాలనీలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సునీతా మహేందర్ రెడ్డి

తమ్మారెడ్డి కృష్ణవేణికి ఘన నివాళి

కొండాపూర్‌లోని సీఆర్ ఫౌండేషన్‌లో తమ్మారెడ్డి కృష్ణవేణికి నివాళులర్పిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

మాదాపూర్, ఏప్రిల్ 7: ప్రముఖ సినీ నిర్మాత, వామ పక్షాల ఉద్యమ శ్రేయోభిలాషి, కీర్తిశేషులు తమ్మారెడ్డి కృష్ణమూర్తి సతీమణి తమ్మారెడ్డి కృష్ణవేణి మూడో వర్ధంతిని ఆదివారం కొండాపూర్‌లోని సీఆర్ ఫౌండేషన్‌లోని వృద్ధాశ్రమంలో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం, ప్రముఖ పాత్రికేయులు ఏబీకే ప్రసాద్, సీఆర్ ఫౌండేషన్ కోశాధికారి వి.చెన్నకేశవరావు, వృద్ధాశ్రమ సలహా మండలి సభ్యులు, డాక్టర్ పి.సరస్వతి, రాజేందర్ రావు వృద్ధాశ్రమ వాసులతో కలిసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఏబీకే ప్రసాద్ మాట్లాడుతూ, తమ్మారెడ్డి కృష్ణమూర్తి, కృష్ణవేణి దంపతులు వృద్ధాశ్రమ స్థాపనకు ఎనలేని కృషి చేసినట్లు తెలిపారు. తమ తుది శ్వాస వరకు ఆశ్రమంలో ఉంటూ సీఆర్ ఫౌండేషన్ అభివృద్ధికి పాటుపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో తమ్మారెడ్డి భరద్వాజ, పలువురు సినీ దర్శకులు, నిర్మాతలు తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్లలో గులాబీ జెండా ఎగరడం ఖాయం: ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్, ఏప్రిల్ 7: చేవెళ్ల గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. పార్టీ శ్రేణుల కృషి, ప్రజల ఆదరాభిమానాలే బీఆర్ఎస్‌కు శ్రీరామరక్షని పేర్కొన్నారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపునకు మద్దతుగా కూకట్‌పల్లి, వివేకానందనగర్ డివిజన్ల పార్టీ శ్రేణులతో ఆదివారం ఎమ్మెల్యే నివాసం వద్ద ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అభ్యర్థి కాసానితో పాటు కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, మాధవరం రోజాదేవి, నార్నె శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ రంగారావులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో బీఆర్ఎస్ నుండచి గెలుపొంది తమ స్వార్థం కోసం ఇతర పార్టీలకు వెళ్లి అభ్యర్థులుగా నిలబడ్డ వారికి బీఆర్ఎస్ చేతిలో ఓటమి తప్పదని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తల కృషి అమోఘమని, ఎంపీ ఎన్నికలలోనూ అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని, కాసానికి అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఎమ్మెల్యే గాంధీ పిలుపునిచ్చారు. తొలి సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం విశేష అభివృద్ధికి నోచుకున్నదని, ప్రతి గడపకు ఈ అంశాలను తీసుకెళ్లి ప్రజల మద్దతును కూడగట్టాలని కోరారు. నియోజకవర్గంలో పార్టీ శ్రేణులకు కంటికి రెప్పలా కాపాడుకుంటానని, వారికి అండగా నిలుస్తానని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్‌ల పార్టీ శ్రేణులు, నాయకులు, పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, చిత్రంలో తదితరులు

■ క్రోధి నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ

గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన శ్రీక్రోధి నామ సంవత్సర పంచాంగాలను ఆదివారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గోగులపాటి కృష్ణమోహన్, సలహాదారులు సర్వేపల్లి రమేశ్ కుమార్, ప్రధాన కార్యదర్శి నిట్టల వెంకటవీర సుబ్రహ్మణ్యస్వామి, ఉపాధ్యక్షులు శ్రీరామశర్మ చక్రధారి, సంయుక్త కార్యదర్శులు పురుహితులు పాల్గొన్నారు.

– కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 7

సమస్యల పరిష్కారానికి కృషి: ముద్దం

కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్‌కు సమస్యలను విన్నవించుంటున్న స్థానికులు

అల్లాపూర్, ఏప్రిల్ 7: బోయిన్‌పల్లి డివిజన్‌లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో కృషి చేస్తానని కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని భవానినగర్‌లోని కార్పొరేటర్ పర్యటించి స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అండర్ డ్రైనేజీ, రోడ్ల సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు కార్పొరేటర్ వివరించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని కార్పొరేటర్ ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సాయిలు, సత్యనారాయణ, సతీష్ యాదవ్, శ్రీరాములు, రమేష్ యాదవ్, చందు యాదవ్, బుర్రి యాదగిరి పాల్గొన్నారు.

అన్ని వేళ లా అండగా నిలుస్తా..: ఉప్పలపాటి



సమస్యల పరిష్కారంతో పాటు చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై కాలనీ వాసులతో కలిసి బల్దియా స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మియాపూర్ డివిజన్ పరిధిలో ఆదివారం పర్యటించారు. డివిజన్ ప్రజలను అభివృద్ధిలో భాగస్వాములను చేస్తానని, కాలనీలకు అన్ని వేళలా అండగా నిలుస్తానని శ్రీకాంత్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఫణి కుమార్, చంద్రిక, రాఘవరెడ్డి, ప్రవీణ్, శివ, కేశవ్, జశ్వంత్, మధు, కృష్ణ, లక్ష్మీపతి, సుమన్, జగదీష్, విశ్వనాథ్, బుచ్చయ్య, గోపాల్ పాల్గొన్నారు. – మియాపూర్, ఏప్రిల్ 7

యువత సాధికారత దిశగా సాగాలి

మిసెస్ ఇండియా విజేత డాక్టర్ ప్రీతి

సమావేశంలో పాల్గొన్న మిసెస్ ఇండియా ప్రీతి అడుసుమల్లి

కొండాపూర్, ఏప్రిల్ 7: యువత సాధికారత లక్ష్యంగా ముందుకు సాగాలని కార్పొరేట్ క్వీన్ మిసెస్ ఇండియా -2024, క్లాసిక్ మిసెస్ ఇండియా - 2024 క్రౌన్ విన్నర్ డాక్టర్ ప్రీతి అడుసుమిల్లి అన్నారు. మాదాపూర్‌లోని కావూరిహిల్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మహిళల అభివృద్ధికి, సమాజానికి తన వంతుగా కృషి చేసేందుకు ఎల్లప్పుడు ముందుంటానన్నారు. టైర్ -2, టైర్-3 పట్టణాలకు చెందిన యువతకు మేకోవర్, గ్రూమింగ్ వృత్తిలో నైపుణ్యాలను అందించేందుకు కొత్తగా అకాడమీని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

'కూకట్‌పల్లి'లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 7: కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో (కేజీ-రూపాయలు) కూరగాయల ధరలు కింది విధంగా ఉన్నాయి. టమాట-17, వంకాయ -18, బెండకాయ -40, పచ్చిమిర్చీ - 55, బజ్జి మిర్చీ- 35, కాకరకాయ- 32, బీరకాయ- 35, క్యాబేజి -19, ఫ్రెంచ్ బీన్స్ -45, క్యారెట్ -23, కాలీఫ్లవర్ -19, దొండ -18, చిక్కుడు- 50, గోరుచిక్కుడు -23, బీట్‌రూట్ -19, క్యాప్సికం- 65, ఆలుగడ్డ -32, కీరా- 22, దోసకాయ- 15, సోరకాయ -9, పొట్లకాయ(1) -18, కందగడ్డ -65, ఉల్లి పొరక -45, ఉల్లిగడ్డ -22, మామిడికాయ- 10 నుంచి 18, అరటికాయ -8 నుంచి 9, చామగడ్డ -35, ముల్లంగి(1)- 4 నుంచి 5, మొరంగడ్డ -18, గుమ్మడికాయ- 40, నిమ్మకాయలు- 55 నుంచి 60, మునగకాయ- 4 నుంచి 5 గా ఉన్నాయి.

■ కాలనీ సమస్యలను పరిష్కరిస్తా..: నార్నె శ్రీనివాసరావు

హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్, కృష్ణవేణి నగర్, సాయి ప్రశాంత్ నగర్ ఫేజ్-2తో పాటు నిజాంపేట హైటెన్షన్ రోడ్డులోని కింది కుంట పార్కులో వాకర్స్, కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలను, కింది కుంట పార్కు అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై స్థానికులతో చర్చించారు. అనంతరం, కార్పొరేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కాలనీలో సమస్యలను పరిష్కరించి దశల వారీగా మౌలిక వసతులను కల్పిస్తామన్నారు. కిందికుంట పార్కులో పూర్తి స్థాయి వసతులను కల్పిస్తామన్నారు. గోడలపై ఆహ్లాదకరమైన చిత్రాలను వేయిస్తామని కార్పొరేటర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా కాలనీ వాసులు, వాకర్స్ పాల్గొన్నారు.

– మియాపూర్, ఏప్రిల్ 7

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

నృత్య ప్రదర్శనలిస్తున్న కళాకారులు

కొండాపూర్, ఏప్రిల్ 7: ఆహ్లాదకర వాతావరణంలో వినసొంపైన సంగీతానికి కనువిందు చేసే కళాకారుల నృత్యరీతులు, సాంస్కృతిక ప్రదర్శనలు సందర్శకులకు ఆహ్లాదాన్ని పంచాయి. వారాంతపు సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా ఆదివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో పలువురు నృత్యకారుల ఒడిస్సీ, మోహినీ అట్టం నృత్యాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా నిర్మల డ్యాన్స్ స్కూల్ గురువులు దేబశ్రి పట్నాయక్ శిష్య బృందం ఒడిస్సీ నృత్య ప్రదర్శనలతో అలరించారు. అనంతరం, డాక్టర్ మైథిలీ అనూప్ శిష్యులు మోహినీ అట్టం నృత్యాలతో ఆకట్టుకున్నారు. సాంస్కృతిక ప్రదర్శనలు చూసేందుకు అధిక సంఖ్యలో సందర్శకులు కుటుంబ సమేతంగా హాజరయ్యారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న తరుణంలో సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు శిల్పారామం నిర్వాహకులు తెలిపారు.

కాలనీ అభివృద్ధిలో భాగస్వాములవుతాం

నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

కొండాపూర్, ఏప్రిల్ 7: కాలనీ అభివృద్ధిలో భాగస్వాములమవుతూ ముందుకు సాగుతామని కొండాపూర్ డివిజన్ శ్రీరామ్‌నగర్ ఏ బ్లాక్ నూతన కమిటీ సభ్యులు పేర్కొన్నారు. కాలనీ అసోసియేషన్‌కు నిర్వహించిన ఎన్నికలలో గెలుపొందిన కమిటీ సభ్యులచే కాలనీ గౌరవాధ్యక్షులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు షేక్ చాంద్ పాషా ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన శివకుమార్ మాట్లాడుతూ, కాలనీ అభివృద్ధికి కృషి చేసేందుకు నూతన కమిటీ కృషి చేస్తుందన్నారు. చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ, ఇతర ఇబ్బందులేమైనా ఉంటే అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేలా కమిటీ ముందుకుసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నీలం రవిందర్ ముదిరాజ్, మాజీ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, నూతన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విజయం ఖాయం

మాజీ మంత్రి తలసానితో భేటీ అయిన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

కంటోన్మెంట్, ఏప్రిల్ 7: మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు నివేదిత, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి ఆదివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలపై చర్చించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్‌తో పాటు మల్కాజిగిరి ఎంపీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై గులాబీ ముఖ్య నేతలకు తలసాని దిశానిర్దేశం చేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంతో పాటు మల్కాజిగిరి ఎంపీ స్థానంలోనూ గులాబీజెండా ఎగరడం ఖాయమని తలసాని శ్రీనివాస్ యాదవ్ దీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బోర్డు మాజీ సభ్యురాలు నళిని కిరణ్, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఆకుల హరి, పెద్దాల నర్సింహయాదవ్‌తో పాటు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

కనక దుర్గమ్మ సేవలో కౌన్సిలర్..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు, దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ ఆదివారం విజయవాడలోని శ్రీకనక దుర్గమ్మ ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృపాకటాక్షంతో ప్రజలు సుఖ, సంతోషాలతో ఉండాలని అభిలషించారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో కౌన్సిలర్ మహేందర్ యాదవ్, మల్లేశ్, శ్రీశైలం యాదవ్, రమేశ్, శ్రీకాంత్, రవి, శివ ఉన్నారు.

– దుండిగల్, ఏప్రిల్ 7;

స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

బన్సీలాల్‌పేట్, ఏప్రిల్ 7: పద్మారావునగర్‌కు చెందిన స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రోడ్ల పక్కన ఉంటున్న నిరాశ్రయులు, అనాథలకు దుస్తులను, పాదచారులకు, ఆర్‌టీసీ డ్రైవర్లు, కండక్టర్లకు మజ్జిగ, మంచినీళ్ల ప్యాకెట్లను పంపిణీ చేశారు. వేసవి కాలంలో నగరంలో ఎండలు తీవ్రంగా ఉండటం వలన, తాము ప్రతి ఆదివారం మజ్జిగ, అంబలి, తాగునీరు పంపిణీ చేస్తున్నామని ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ సంజీవ్ కుమార్, ఉపాధ్యక్షురాలు పావని తెలిపారు. అఖిల్, హరీశ్ కుమార్ పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

సికింద్రాబాద్, ఏప్రిల్ 7: ఇటీవలే కాంగ్రెస్ ప్రకటించిన పార్లమెంట్ స్థానాల్లో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు స్థానం కల్పించకుండా చేసిన తీవ్రమైన అన్యాయాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం సీతాఫల్‌మండి చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్‌మాదిగ, కొమ్ము శేఖర్, తుమ్మల శివప్రసాద్, నర్సింగ్, గసగంటి విజయకుమార్, మహేందర్, దేవేందర్, సుజాత, మురళీధర్ పాల్గొన్నారు.

వడ్డెరల సమస్యలు పరిష్కరించాలి

బీఆర్ఎస్ నేతలను కోరిన వడ్డెర సంక్షేమ సంఘం నేతలు

సమస్యలను పరిష్కరించాలని పద్మారావు గౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న వడ్డెర సంఘం నేతలు

బంజారాహిల్స్, ఏప్రిల్ 7: రాష్ట్రంలో వడ్డెర కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని తెలంగాణ వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు అన్నారు. సికింద్రాబాద్ బీఆర్ఎస్ లోక్‌సభ అభ్యర్థి టి.పద్మారావుగౌడ్‌తో పాటు ఇతర నాయకులకు ఆదివారం వినతిపత్రం అందజేశారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ నాయకుల సమావేశంలో ఖైరతాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు ఆర్.ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు వరికుప్పల కుమార్ ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో వడ్డెరలు ఎస్సీ జాబితాలో ఉన్నారన్నారు. రాష్ట్రంలోని సుమారు 40లక్షల మంది వడ్డెర కులస్తులు ఉన్నారని, వారిలో అత్యధికంగా అనేక ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. వడ్డెరల సమస్యలను పరిష్కరించేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్, బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్, కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

■ మాల మహానాడు గ్రేటర్ అధ్యక్షుడు నీలం చిరంజీవి

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 7: భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మాల మహానాడు గ్రేటర్ అధ్యక్షుడు నీలం చిరంజీవి అన్నారు. కూకట్‌పల్లి వై జంక్షన్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ మాల మహానాడు, గ్రేటర్ మాల మహానాడు ఆధ్వర్యంలో భారత రాజ్యంగ రక్షణ యాత్ర కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగ రక్షణే లక్ష్యంగా చేపట్టిన యాత్ర ఈ నెల 8న బోడుప్పల్‌లో జరిగే సభతో ముగుస్తుందని, దళితులంతా భారీగా హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు లవ కుమార్, హజ్జ నర్సింహారావు, కృష్ణ, ముక్కు శివ కుమార్, సూర్యప్రకాష్, తరుణ్ రాజు, చందు, ఐలయ్య, మొగులయ్య, రాజయ్య, మచ్చేందర్ పాల్గొన్నారు.

మూసాపేట వై జంక్షన్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ రక్షణ యాత్ర కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నీలం చిరంజీవి, లవ కుమార్, నర్సింహారావు, శివ, కృష్ణ తదితరులు

9 నుంచి రంగస్థల నాటక మహోత్సవాలు

బంజారాహిల్స్, ఏప్రిల్ 7: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతియేటా నిర్వహించే ఉగాది రంగస్థల నాటక మహోత్సవాలను ఏప్రిల్ 9నుంచి 13వరకు ఫిలింనగర్‌లోని రామానాయుడు కళా మండపంలో నిర్వహించనున్నామని నిర్వాహకులు పొత్తూరు వెంకట సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగుభాష గొప్పదనంతో పాటు నాటకరంగంపై మక్కువతో రంగస్థల నాటక మహోత్సవాలు నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రతిరోజూ రాత్రి 7గంటల నుంచి 10గంటల దాకా ప్రఖ్యాత నాటక సంస్థలు పౌరాణిక నాటకాలను ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. గుణనిధి, మోహినీ భస్మాసుర, బాలనాగమ్మ, సత్యహరిశ్చంద్ర, యయాతి చరిత్ర నాటక మహోత్సవాల్లో ప్రదర్శిస్తారని తెలిపారు. నాటక ప్రియులు, కళాభిమానులు ఈ ఉత్సవాలను తిలకించాలని కోరారు.

ప్రారంభానికి ముందే.. అగ్నిప్రమాదం

బండ్లగూడ, ఏప్రిల్ 7: వారంలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న సూపర్ మార్కెట్‌లో మంటలంటుకొని ఆస్తి నష్టం జరిగింది. ఈ సంఘటన బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చోటు చేసుకుంది. జిల్లా అసిస్టెంట్ ఫైర్ అధికారి గిరిధర్‌రెడ్డి తెలిపిన ప్రకారం.. కార్పొరేషన్ పరిధిలోని ప్రధాన రహదారి వెంట ఉన్న రత్నదీప్ సెలక్ట్ సూపర్ మార్కెట్ కొత్తగా రూపుదిద్దుకుంటుంది. ఆదివారం ఉదయం ఆ సూపర్ మార్కెట్లో ఒక్కసారిగా దట్టమైన పొగలు అలుముకుని మంటలు అంటుకున్నాయి. స్థానికుల సమాచారంతో ఫైర్‌స్టేషన్ సిబ్బంది అక్కడికి చేరుకుని రెండు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపులోకి తెచ్చారు. ఎలాంటి ప్రాణ నష్టం జరుగలేదని ఆయన తెలిపారు. షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదం జరిగిండొచ్చని తెలిపారు. ఘటనా స్థలాన్ని డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి పరిశీలించారు.

మణికొండలో మజ్జిగ కేంద్రం ఏర్పాటు

మణికొండ: ప్రజల దాహార్తిని తీర్చేందుకు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని మణికొండ మున్సిపల్ చైర్మన్ కె.నరేందర్ అన్నారు. ఆదివారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మర్రిచెట్టు సర్కిల్‌లో లక్ష్యా ఫుడ్‌వేస్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.